క్లుప్తంగా

అంత్యక్రియలకు ఆర్థికసాయం



బచ్చన్నపేట : మండలంలోని కొన్నె గ్రామానికి చెందిన పిట్టల నర్సమ్మ ఆదివారం మృతి చెందింది. బాధిత కుటుంబ సభ్యులకు కాంగ్రెస్ పార్టీ నాయకుడు, సామాజిక వేత్త జంగిటి విద్యానాథ్ రూ. 5వేల ఆర్థికసాయాన్ని అందించారు. కార్యక్రమంలో మాజీ సర్పంచ్ వెంకట్ గౌడ్, నాయకులు పలువురు పాల్గొన్నారు.

మృదుల కిడ్స్‌లో గ్రాడ్యుయేషన్ డే



జనగామ : జనగామ పట్టణంలోని బాలాజీ నగర్‌లో గల మృదుల కిడ్స్ గ్రాడ్యుయేషన్ డే వేడుకలకు ప్రజా గాయకుడు, శాసనమండలి సభ్యుడు గోరెటి వెంకన్న ముఖ్య అతిథిగా హాజరయ్యారు. అనంతరం చిన్నారులు గ్రాడ్యుయేషన్ సర్టిఫికెట్లు అందుకోగా వెంకన్న ఆశీర్వదించారు. ఈ కార్యక్రమంలో కిడ్స్ ప్రిన్సిపాల్ సునీత, ఉపాధ్యాయులు, తల్లిదండ్రులు పాల్గొన్నారు.

పరామర్శ



పాలకుర్తి : మండలంలోని దర్దేపల్లి గ్రామానికి చెందిన చిన్న ఎల్లయ్య ప్రమాదవశాత్తు మృతి చెందడం కాంగ్రెస్ పార్టీకి తీరని లోటని నియోజకవర్గ ఇన్‌చార్జ్ ఝాన్సీరెడ్డి తెలిపారు. ఆదివారం బాధిత కుటుంబ సభ్యులను ఆమె పరామర్శించారు. బాధిత కుటుంబాన్ని ఆదుకుంటామని అన్నారు. బ్లాక్ కాంగ్రెస్ అధ్యక్షుడు రాపాక సత్యనారాయణ, మండల అధ్యక్షుడు గిరగాని కుమారస్వామి, మాజీ సర్పంచ్ యా కాంతరావు, గ్రామ కమిటీ అధ్యక్షుడు ఎడవెల్లి దండయ్య, గాదెపాక భాస్కర్ ఉన్నారు.

నేడు అవగాహన సదస్సు

పెద్దవంగర: రాష్ట్ర ప్రభుత్వం ప్రతిష్టాత్మంగా ప్రవేశపెట్టిన భూ భారతి చట్టంపై అవగాహన కార్యక్రమాన్ని చేపట్టునున్నట్లు తహసీల్దార్ మహేందర్ ఆదివారం ఒక ప్రకటనలో పేర్కొన్నారు. మండల కేంద్రంలోని రైతు వేదికలో ఉదయం 9 గంటల సమావేశం ప్రాంభమవుతున్నట్లు తెలిపారు. ఈ కార్యక్రమానికి కలెక్టర్ అద్వైత్ కుమార్ సింగ్, ఎమ్మెల్యే యశస్విని రెడ్డి హాజరవుతారన్నారు.

శిలాఫలకానికే పరిమితం

నాలుగేళ్లయినా ప్రారంభం కాని ఆరోగ్య ఉప కేంద్రం నిర్మాణ పనులు

- పట్టించుకోని అధికారులు, పాలకులు

చిల్పూరు : మల్కాపూర్ పీహెచ్‌సీ పరిధిలోని శ్రీపతిపల్లి గ్రామంలో ఆరోగ్య ఉప కేంద్రం భవన నిర్మాణానికి 2021 అక్టోబర్‌లో శిలాఫలకం ఏర్పాటు చేశారు. కానీ నాలుగేళ్లు గడుస్తున్నా నేటికి పనులు మాత్రం ప్రారంభం కాలేదు. మండలానికి చివరి పెద్దగ్రామం కావడంతో ప్రజలకు అన్ని వసతులతో కూడిన వైద్యసేవలను అందించేందుకు స్థలం ఇస్తే భవన నిర్మాణానికి నిధులు మంజూరు చేస్తామని అప్పటి బీఆర్‌ఎస్ ప్రభుత్వం ప్రకటించింది. దీంతో మాజీ సర్పంచ్ కేశిరెడ్డి ప్రత్యూషారెడ్డి ఆధ్వర్యంలో సమావేశం నిర్వహించి గ్రామ పంచాయతీ ఎదురుగా ఉన్న గొట్టం విజయపాల్‌రెడ్డికి చెందిన 30 గుంటల స్థలాన్ని కేటాయించారు. భవన నిర్మాణానికి పంచాయతీ రాజ్ శాఖ నుంచి నిధులు సైతం మంజూరయ్యాయి. కాగా అప్పటి బీఆర్‌ఎస్ పార్టీ ఎమ్మెల్యే రాజయ్య ఆరోగ్య ఉపకేంద్రం భవన నిర్మాణానికి శంకుస్థాపన చేయించేందుకు యుద్ధ ప్రాతిపదికన తేదీ లేకుండా శిలాఫలకం వేయించారు. అప్పటి నుంచి రెండేళ్ల పాటు శంకుస్థాపన చేసేందుకు వాయిదా పడుతూ వచ్చింది. దీంతో కాంట్రాక్టర్ భవనం నిర్మిస్తే నిధులు సరిపోవని చేతులెత్తేశాడు. అప్పటి నుంచి నేటి వరకు కేవలం శిలాఫలకమే దర్శనమిస్తోంది. అధికారులు స్పందించి భవన నిర్మాణానికి ముందుకు రావాలని గ్రామస్తులు కోరుతున్నారు.



నాలుగేళ్ల క్రితం తేదీ లేకుండా వేసిన శిలాఫలకం

మే డేను జయప్రదం చేయాలి

చిల్పూరు : మే డేను జయప్రదం చేయాలని సీఐటీయూ మండల కార్యదర్శి అపరాదపు రాజు సూచించారు. కేంద్ర, రాష్ట్ర ప్రభుత్వాలు కార్మిక, ప్రజా వ్యతిరేక విధానాలను అవలంబిస్తోందని, మే డే స్ఫూర్తితో ప్రజా ఉద్యమాలకు పదును పెట్టాల్సిన అవసరం ఉందని ఆయన పేర్కొన్నారు. మే 1వ తేదీన మండలంలోని పలు గ్రామాల్లో ప్రపంచ కార్మిక దినోత్సవాన్ని ఘనంగా నిర్వహించాలని, యూనియన్ నాయకులతో రాజు ఆదివారం సమావేశం ఏర్పాటు చేసి మాట్లాడారు. కార్యక్రమంలో కిష్టయ్య, నసీబా, వెంకటయ్య, బాబు, కొంరయ్య, రాజేందర్, రాజయ్య, గట్టుమల్లు, మల్లయ్యమయ, సాదం రమేష్ తదితరులు పాల్గొన్నారు.



మాట్లాడుతున్న రాజు

ఓవర్ టేక్ చేయబోయి.. బైక్ అదుపు తప్పి

- ఖమ్మం జిల్లా యువకుడి మృతి

రఘునాథపల్లి : వరంగల్–హైదరాబాద్ జాతీయ రహదారిపై కోమళ్ల టోల్ ప్లాజా సమీపంలో ఓవర్ టేక్ చేయబోయి.. బైక్ అదుపు తప్పి ఓ యువకుడు మృతిచెందాడు. ఈ ఘటన ఆదివారం చోటు చేసుకుంది. పోలీసులు తెలిపిన వివరాల ప్రకారం.. ఖమ్మం జిల్లా ముదిగొండ మండలం గోకినపల్లి గ్రామానికి చెందిన యువకుడు గుంజులూరి ఉదయ్ (24) హైదరాబాద్‌కు తన ద్విచక్రవాహనంపై వెళ్తున్నాడు. కోమళ్ల టోల్ ప్లాజా సమీపంలో ముందు వెళ్తున్న వాహనాన్ని ఓవర్ టేక్ చేయబోయి అదుపు తప్పి రహదారి పక్కనే ఉన్న రెయిలింగ్‌ను ఢీకొట్టాడు. దీంతో ఉదయ్ తలకు తీవ్ర గాయాలై అక్కడికక్కడే ప్రాణాలు కోల్పోయాడు. సంఘటన స్థలాన్ని పోలీసులు పరిశీలించి పోస్టుమార్టం నిమిత్తం మృతదేహాన్ని జనగామ ప్రభుత్వ ఆస్పత్రికి తరలించారు. మృతుడి కుటుంబ సభ్యులకు సమాచారమందించి కేసు నమోదు చేసి దర్యాప్తు చేస్తున్నట్లు ఎస్సై డి.నరేష్ వివరించారు.

చికిత్స పొందుతున్న వ్యక్తి మృతి

బచ్చన్నపేట : బైక్ అదుపు తప్పి గాయపడిన వ్యక్తి చికిత్స పొందుతూ శనివారం రాత్రి మృతి చెందాడు. ఆదివారం ఎస్సై ఎస్‌కే అబ్దుల్ హమీద్ తెలిపిన వివరాల ప్రకారం.. యాదాద్రిభువనగిరి జిల్లా రాజపేట మండలం పాముకుంటకు చెందిన బోడపట్ల వెంకటయ్య (47) శనివారం ఉదయం తన బైక్‌పై సిద్దిపేట జిల్లా చేర్యాల మండలంలోని చుంచనకోటకు వస్తున్నాడు. ఈ క్రమంలో మండలంలోని పడమటికేశ్వాపూర్ శివారు హనుమాన్ పేట నుంచి నాగిరెడ్డిపల్లి క్రాస్ దగ్గర ప్రమాదవశాత్తు వెంకటయ్య బైక్ అదుపు తప్పడంతో కింద పడిపోయాడు. గమనించిన స్థానికులు చికిత్స నిమిత్తం చేర్యాలకు తీసుకెళ్లగా మెరుగైన వైద్యం కోసం ఎంజీఎం ఆస్పత్రికి తరలించారు. అక్కడ చికిత్స పొందుతూ శనివారం రాత్రి మృతి చెందాడు. మృతునికి భార్య పిల్లలు ఉన్నారు. కుటుంబ సభ్యుల ఫిర్యాదు మేరకు ఘటన స్థలానికి ఎస్సై చేరుకొని కేసు నమోదు చేసి దర్యాప్తు చేస్తున్నారు.



ఉదయ్ మృతదేహం

వేంకటేశ్వర బధిరుల పాఠశాలలో ప్రవేశానికి దరఖాస్తులు

హన్మకొండ కల్చరల్: హనుమకొండ ప్రగతినగర్ కాలనీ ఫేస్ –2లో తిరుమల తిరుపతి దేవస్థానం ఆధ్వర్యంలో నిర్వహిస్తున్న శ్రీవేంకటేశ్వర బధిరుల ఉన్నత పాఠశాలలో 2025–26 విద్యా సంవత్సరానికి ప్రవేశాలకు దరఖాస్తులు స్వీకరిస్తున్నామని పాఠశాల ప్రిన్సిపాల్ జె.లక్ష్మీనర్సమ్మ ఆదివారం ఒక ప్రకటనలో తెలిపారు. ఏప్రిల్ 28 నుంచి జూన్ 21 వరకు దరఖాస్తులు చేసుకోవాలని, ఒకటో తరగతి నుంచి ఐదో తరగతి చదువుతున్న విద్యార్థులు మాత్రమే దరఖాస్తు చేసుకోవాలని, ప్రవేశం పొందిన వారికి ఉచితంగా హాస్టల్ వసతి, ఒకటో తరగతి నుంచి 10వ తరగతి వరకు ఉచితంగా బోధన ఉంటుందని తెలిపారు. సదరం గుర్తింపు , ఆధార్, యూడీఐడీ, కులం, ఆదాయం సర్టిఫికెట్, రేషన్ కార్డు, నాలుగు పాస్‌ఫొటోలు పాఠశాల కార్యాలయంలో అందజేయాలని వివరించారు.

సన్మానం



హరిప్రసాద్‌ను సన్మానిస్తున్న నాయకులు

జనగామ రూరల్ : బార్ అసోసియేషన్ జిల్లా ప్రెసిడెంట్‌గా ఎన్నికైన దండేబోయిన హరిప్రసాద్ యాదవ్‌ను ఆదివారం విశ్వబ్రాహ్మణ, విశ్వకర్మ జిల్లా సంఘం ఆధ్వర్యంలో శాలువాతో సన్మానించారు. జిల్లా అధ్యక్షుడు నారోజు రామేశ్వరచారి, దీగోజు నరసింహచారి, వలబోజు చక్రపాణి, కోశాధికారి మల్లికార్జున్ తదితరులు పాల్గొన్నారు.

అన్నదానం



పాలకుర్తి : అమావాస్య సందర్భంగా ఆదివారం మండల కేంద్రంలో అన్న వితరణ కమిటీ ఆధ్వర్యంలో అన్నదానం చేశారు. దాతలు మారం శ్రీనివాస్, అల్లాడి శ్రీనివాస్, నంగునూరు మధు, రామగిరి నాగరాజు, మంతెన విద్యాసాగర్, పుస్కూరి రాము మాట్లాడుతూ అన్నదానం గొప్ప సంతృప్తిగా ఉందని అన్నారు. యువజన ఆర్యవైశ్య సంఘం జిల్లా అధ్యక్షుడు గజ్జి సంతోష్ కుమార్, అవిరినేని పోతన రావు, అల్లాడి వాసవి తదితరులు పాల్గొన్నారు.

ఆర్యవైశ్య సంఘం ఆధ్వర్యంలో..



జఫర్‌గఢ్ : ఆర్యవైశ్య సంఘం ఆధ్వర్యంలో జఫర్‌గఢ్‌లో 200 మందికి అన్నదానం చేశారు. ఈ కార్యక్రమంలో ఆర్యవైశ్య సంఘం మండల అధ్యక్షుడు అంచూరి యుగంధర్, సోమేశ్వర్, అశోక్, శ్రవణ్‌కుమార్, సీతారాములు, రమేష్, బజ్జూరి మణికాంత్, కృష్ణ, సుధీర్, చిన్న భద్రయ్య, ప్రశాంత్, సతీష్‌తో పాటు తదితరులు పాల్గొన్నారు.

కార్యకర్తలకు అండగా బీఆర్‌ఎస్



బీఆర్‌ఎస్ జిల్లా కార్యాలయంలో గులాబీ జెండా ఆవిష్కరిస్తున్న ఎమ్మెల్యే రాజేశ్వర్‌రెడ్డి

- ఎమ్మెల్యే డాక్టర్ పల్లా రాజేశ్వర్‌రెడ్డి

జనగామ : కార్యకర్తలతో పాటు ఎవరికి ఏ ఇబ్బంది వచ్చినా బీఆర్‌ఎస్ అండగా ఉంటుందని ఎమ్మెల్యే డాక్టర్ పల్లా రాజేశ్వర్‌రెడ్డి అన్నారు. బీఆర్‌ఎస్ ఆవిర్భావ దినోత్సవాన్ని పురస్కరించుకొని పార్టీ జిల్లా కార్యాలయంలో ఆదివారం నిర్వహించిన వేడుకల్లో ఆయన గులాబీ జెండాను ఆవిష్కరించారు. అనంతరం పట్టణంలోని క్యాంపు కార్యాలయం, 11, 12, 22 వార్డుల్లోనూ జెండాలు ఎగురవేశారు. అంతకు ముందు బాణాసంచా పేల్చి స్వీట్లు పంపిణీ చేశారు. ఈ సందర్భంగా ఎమ్మెల్యే మాట్లాడుతూ కేసీఆర్ తెలంగాణ సాధనే ఏకైక లక్ష్యంగా టీడీపీ ప్రాథమిక సభ్యత్వం, డిప్యూటీ స్పీకర్, ఎమ్మెల్యే పదవులకు రాజీనామా చేసి మలిదశ ఉద్యమంలోకి అడుగు పెట్టారని, 2001 ఏప్రిల్ 27న టీఆర్‌ఎస్(ప్రస్తుత భారత రాష్ట్ర సమితి) పురుడు పోసుకుందని చెప్పారు. దేశంలో అనేక పార్టీలను ఏకతాటిపైకి తీసుకువచ్చిన కేసీఆర్ త్యాగంతో ప్రత్యేక రాష్ట్రం సాధించుకున్నట్లు వివరించారు. 2014లో 66 సీట్లతో అధికారంలోకి వచ్చిన కేసీఆర్ ప్రభుత్వం నాలుగు కోట్ల తెలంగాణ ప్రజల హృదయాల్లో ఇంటి పార్టీగా స్థిరపడి పోయిందని స్పష్టం చేశారు. కాంగ్రెస్ అధికారంలోకి వచ్చిన ఏడాదిన్నర కాలంలో ప్రజలు మళ్లీ కేసీఆర్ అధికారంలోకి రావాలని కోరుకుంటున్నారని తెలిపారు.

జిల్లా నుంచి 70 వేల మంది..

హనుమకొండ జిల్లా ఎల్కతుర్తిలో ఆదివారం జరిగిన బీఆర్‌ఎస్ రజతోత్సవ సభకు జిల్లాలోని జనగామ, స్టేషన్‌ఘన్‌పూర్, పాలకుర్తి నియోజకవర్గాల నుంచి సుమారు 70వేల మంది వరకు తరలివెళ్లారు. ఎమ్మెల్యే పల్లా రాజేశ్వర్‌రెడ్డి ఆధ్వర్యాన 1,400 వాహనాల్లో 25వేల మందికి పైగా వెళ్లగా, వాహన ర్యాలీలను ప్రారంభించిన ఆయన కేడర్‌తో కలిసి బయలు దేరారు. గ్రామాల్లో గులాబీ జెండాలు ఎగుర వేసిన అనంతరం కార్యకర్తలు, నాయకులు కేక్‌కట్ చేసి పార్టీ ఆవిర్భావ సంబురాలు జరుపుకున్నాక రజతోత్సవ సభకు బయలుదేరారు.

ఉపాధి కూలీలకు ఓఆర్‌ఎస్ ప్యాకెట్ల పంపిణీ

పాలకుర్తి టౌన్ : ఉపాధిహామీ పని చేస్తున్న కూలీలకు ఆదివారం ఆశవర్కర్లు, ఏఎన్‌ఎంలు ఓఆర్‌ఎస్ ప్యాకెట్లను పంపిణీ చేశారు. ఈ సందర్భంగా వైద్యాధికారి సిద్ధార్థ రెడ్డి మాట్లాడుతూ..మండలంలోని అన్ని గ్రామాల్లో మండుటెండలో పని చేస్తున్న కూలీలకు ఓఆర్‌ఎస్ ప్యాకెట్లను పంపిణీ చేస్తున్నట్లు తెలిపారు.ఈ కార్యక్రమంలో పంచాయతీ కార్యదర్శి మహేష్, ఆశ వర్కర్ పసులాది శోభారాణి పాల్గొన్నారు.



ఓఆర్‌ఎస్ ప్యాకెట్లు పంపిణీ చేస్తున్న ఆశ కార్యకర్తలు

సన్మాన సభకు తరలి రావాలి



సమావేశంలో మాట్లాడుతున్న శ్రీనివాస్

చిల్పూరు : పద్మశ్రీ గ్రహీత, ఎమ్మార్పీఎస్ వ్యవస్థాపక అధ్యక్షుడు మంద కృష్ణ సన్మాన సభను జయప్రదం చేయాలని మండల ఇన్‌చార్జ్ గంగారపు శ్రీనివాస్ పిలుపునిచ్చారు. మండల కేంద్రంలో ఆదివారం ఎమ్మార్పీఎస్, ఎంఎస్పీ అనుబంధ విభాగాల ముఖ్య కార్యకర్తల సమావేశం మండల నాయకుడు మట్టెడ అనిల్ అధ్యక్షతన నిర్వహించారు. కార్యక్రమంలో అరూరి ప్రదీప్, శేఖర్, అశోక్, బాలస్వామి, సుకేందర్, ప్రణయ్, శ్రీకాంత్, నవీన్, వినయ్ పాల్గొన్నారు.

విజయవంతం చేయాలి

లింగాలఘణపురం : పద్మశ్రీ గ్రహీత మంద కృష్ణ మాదిగ సన్మాన సభకు ప్రతీ ఒక్కరు హాజరై విజయవంతం చేయాలని ఎమ్మార్పీఎస్ మండల ఇన్‌చార్జ్ బొట్ల మహేశ్ కోరారు. ఆదివారం మండల కేంద్రంలో ఎమ్మార్పీఎస్, ఎంఎస్పీ అనుబంధ విభాగాల ముఖ్యకార్యకర్తల సమావేశం ఉపాధ్యక్షుడు ఉపేందర్ అధ్యక్షతన జరిగింది. మండల పరిధిలో గ్రామాల ప్రజలను ఐక్యంగా ఏకం చేసి సన్మాన సభకు తరలించాలని కోరారు. సమావేశంలో నాయకులు నిర్మల, భాస్కర్, రవి, రవీందర్, కరుణాకర్, నాగార్జున, నర్సింహ్మ పాల్గొన్నారు.

పూర్వ విద్యార్థుల ఆత్మీయ సమ్మేళనం



సమ్మేళనంలో పాల్గొన్న పూర్వ విద్యార్థులు

దేవరుప్పుల : మండల కేంద్రంలోని హైస్కూల్‌లో 1994–95 పదో తరగతి చదివిన పూర్వ విద్యార్థులు ఆదివారం ఆత్మీయ సమ్మేళనం జరుపుకున్నారు. పూర్వ విద్యార్థి గోలి తిరుపతిరెడ్డి అధ్యక్షతన జరిగిన సమావేశంలో నాటి గురువులు, సహచర విద్యార్థులు మృతులకు సంతాప సూచకంగా రెండు నిమిషాలు మౌనం పాటించారు. మూడు దశాబ్దాల తర్వాత కలిసిన సహచరులు ఆత్మీయతతో ఆలింగనం చేసుకున్నారు. నాటి గురువులు రమేష్‌శర్మ, చంద్రారెడ్డి, నబీసాహెబ్, యాదవరెడ్డి, నర్సింహ్మ చార్యలను ఘనంగా సన్మానించి జ్ఞాపికలను అందజేశారు. జాకీర్, తిరుపతిరెడ్డి, రవీందర్, మల్లేష్, కొండయ్య, ఎల్లయ్య, సుధాకర్, విజయలక్ష్మి, సృజన, అంజలి తదితరులు పాల్గొన్నారు.

పార్ట్‌టైం అధ్యాపకుల సమస్యలు పరిష్కరించాలి

కేయూ క్యాంపస్: యూనివర్సిటీల్లో పనిచేస్తున్న పార్ట్‌టైం అధ్యాపకుల సమస్యలను పరిష్కరించాలని కాకతీయ యూనివర్సిటీలోని పార్ట్‌టైం అధ్యాపకుల అసోసియేషన్ బాధ్యులు కోరారు. ఈమేరకు కేయూ దూరవిద్య కేంద్రం ఆవరణలోని అంబేడ్కర్ విగ్రహానికి ఆదివారం వినతిపత్రం అందజేసి నిరసన తెలిపారు. ఈ సందర్భంగా కేయూ పార్ట్‌టైం అధ్యాపకుల అసోసియేషన్ అధ్యక్షుడు డాక్టర్ రాంబాబు మాట్లాడుతూ యూనివర్సిటీల్లో పార్ట్‌టైం అధ్యాపకులకు ఉద్యోగ భద్రత కల్పించాలని డిమాండ్ చేశారు. కాంగ్రెస్ పార్టీ మేనిఫెస్టోలో పేర్కొన్న విధంగా హామీని వెంటనే నెరవేర్చాలని కోరారు. 12 యూనివర్సిటీల్లోని 927మంది పార్ట్‌టైం అధ్యాపకులకు మినిమం టైం స్కేల్ ఇవ్వాలని సూచించారు. అనంతరం, దూరవిద్య కేంద్రం ఆవరణలోని మహాత్మాజ్యోతిబా పూలే దంపతుల విగ్రహాలు, బాబూ జగ్జీవన్ రామ్ విగ్రహానికి వినతిపత్రం అందజేశారు. కార్యక్రమంలో అసోసియేషన్ బాధ్యులు డాక్టర్ తిరుణహరి శేషు, విజయ్‌కుమార్, భిక్షపతి, బాలకృష్ణ, శ్రీధర్, రాజేందర్, కుమార్, నాగరాజు, దాసు, ఫణీంద్ర, సురేష్, సదానందం, శంకర్, రమేశ్ తదితరులు పాల్గొన్నారు.



అంబేడ్కర్ విగ్రహానికి వినతిపత్రం అందజేసి నిరసన తెలుపుతున్న పార్ట్‌టైం అధ్యాపకులు

జనగామ: మున్సిపల్ మాజీ చైర్‌పర్సన్ గాడిపెల్లి ప్రేమలతారెడ్డి, మాజీ కౌన్సిలర్ ముస్త్యాల దయాకర్ ఆధ్వర్యంలో..



జనగామ: మాజీ కౌన్సిలర్ జాకంటి లక్ష్మీశ్రీశైలం ఆధ్వర్యంలో..



జనగామ: ఇర్రి రమణారెడ్డి ఆధ్వర్యంలో..



ఎల్కతుర్తికి తరలిన బీఆర్‌ఎస్ నాయకులు

సాక్షి నెట్‌వర్క్ : హనుమకొండ జిల్లా ఎల్కతుర్తిలో బీఆర్‌ఎస్ పార్టీ నిర్వహించిన రజతోత్సవ సభకు జనగామ నియోజకవర్గానికి చెందిన పలువురు నాయకులు ఆదివారం తరలివెళ్లారు. మార్కెట్ కమిటీ మాజీ చైర్మన్ బాల్దె సిద్ధిలింగం, మున్సిపల్ మాజీ చైర్ పర్సన్ గాడిపెల్లి ప్రేమలతారెడ్డి, బీఆర్‌ఎస్ పట్టణ అధ్యక్షుడు తాళ్ల సురేష్‌రెడ్డి, రైతు సమన్వయ సమితి జిల్లా మాజీ అధ్యక్షుడు ఇర్రి రమణారెడ్డి, మున్సిపల్ కో ఆప్షన్ సభ్యుడు మసిఉర్ రెహమాన్, బచ్చన్నపేట మాజీ వైస్ ఎంపీపీ కల్లూరి అనిల్ రెడ్డి, మాజీ కౌన్సిలర్లు పగిడిపాటి సుధసుగుణాకర్‌రాజు, ముస్త్యాల దయాకర్, జాకంటి లక్ష్మీశ్రీశైలం, గుర్రం భూలక్ష్మినాగరాజు, జనగామ 11వ అధ్యక్షుడు యెలగందుల కృష్ణ, 21వ వార్డు నాయకులు మామిడాల రాజు సభకు తరలివెళ్లారు. అలాగే బీఆర్‌ఎస్ ఆవిర్భావ దినోత్సవాన్ని జిల్లా వ్యాప్తంగా పారనాయకులు ఘనంగా నిర్వహించారు. ఈ సందర్భంగా ఆయా గ్రామాల్లో నాయకులు, కార్యకర్తలు పార్టీ గద్దె వద్ద గులాబీ జెండాలను ఎగురవేశారు.



జనగామ: 3వ వార్డులో మాజీ కౌన్సిలర్ పగిడిపాటి సుధాసుగుణాకర్‌రాజు ఆధ్వర్యంలో..



జనగామ: కేటీఆర్‌తో మాజీ ఏఎంసీ చైర్మన్ బాల్దె సిద్ధిలింగం



పాలకుర్తి టౌన్: గులాబీ జెండాను ఆవిష్కరిస్తున్న నాయకులు



స్టేషన్‌ఘన్‌పూర్: పాంనూర్‌లో..



స్టేషన్‌ఘన్‌పూర్: మాజీ ఎమ్మెల్యే రాజయ్య తదితరులు



బచ్చన్నపేట: అమరవీరుల స్తూపం వద్ద..



చిల్పూరులో..



లింగాలఘణపురం: నెల్లుట్లలో..



జఫర్‌గఢ్: సూరారంలో..